JET16-5-TE

# కష్టకాలంలో దేవుడు ఎక్కడ ఉన్నాడు? కార్యక్రమం-5.

**అనౌన్సర్:**ఈ రోజు జాన్ ఆంకర్ బర్గ్ షో లో జీవితంలో ఆశ్చర్య కార్యాలు జరుగుతాయి. ఈ రోజు ఆరోగ్యంగా ఉంటే, రేపు మీకు మరణాంతకమైన వ్యాధి ఉన్నదని డాక్టర్ చెప్పవచ్చు. విపత్తులు, వాతావరణం, నేరాలు, రోగాలు మన జీవితాల్ని ఒక్క క్షణంలో మార్చివేయ గలవు. అలాంటప్పుడు దేవుడు ఎక్కడున్నాడని ప్రజలు అడగవచ్చు. వీళ్ళు, వారికంటే ఎక్కువ బాధలు అనుభవించిన వారి వద్దనుండి జవాబులను కోరుతున్నారు. ఈ రోజు, ఇలాంటి ఇద్దరి కథనాల్ని వినండి.

జాని ఎరిక్సన్ టడా. పదిహేడేళ్ళ వయసులో ఈత కొడుతున్నప్పుడు జరిగిన ప్రమాదంలో వెన్నెముక విరిగి పక్షవాతం వచ్చింది. గత యాభై ఏళ్ళుగా చక్రాల కుర్చీలోనే కూర్చుని ఉన్నది. దానిపైన, చాతి కేన్సరు రాగా ప్రతీదినం విపరీతమైన నొప్పితో బాధపడుతుంది. మూడి బైబిలు ఇన్స్టిట్యూట్ అధ్యక్షుడు డా. మైకేల్ ఎస్లె కి భరించలేనంత వీపు నొప్పి రావడంతో ఆపదవికి రాజీనామా చేశాడు. చాలా సార్లు ఆపరేషనులు చేసి. డిస్క్ లన్నిటినీ డాక్టర్లు పూర్తిగా తొలగించి వేసి, ప్రాణాలు కాపాడేందుకు వెన్నెముకలోని ఎముకలన్నిటినీ కలిపారు. ఇప్పుడు బ్రెంట్ వుడ్, టేనేస్సి లో బైబిలు సంఘములో ప్రధాన పాస్టరుగా పనిచేస్తున్నాడు కానీ, విపరీతమైన నొప్పితో బాధపడుతున్నాడు. వీరిద్దరూ. కష్టాల్లో దేవుడు ఎక్కడ ఉన్నాడనే ప్రశ్నకు ఈ రోజు జవాబిస్తారు. ఈ ప్రత్యేక జాన్ ఆంకర్ బర్గ్ షోలో మాతో కలుసుకోండి.

*****

డా. జాన్ ఆంకర్ బర్గ్: __:మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం. నా పేరు జాన్ ఆంకర్ బర్గ్. ఈ కార్యక్రమాన్ని చూస్తున్నందుకు వందనములు. మీరిప్పుడు విన్నట్లుగా డా. మైకేల్ ఎస్లె, జానీ ఎరిక్సన్ టడాలు మన మధ్యకు అథిదులుగా వచ్చారు. నేటి మన ప్రసంగంశం, - నిరంతరం సమస్యలను ఎదుర్కుంటూ నిరాశా నిస్పృహల్లో కృంగిపోకుండా ఎలా నిలదొక్కుకోవడం? చెప్పండి. ప్రజలారా, మీకు సమస్యలున్నాయి. మీలో కొందరు కొన్ని ప్రత్యేకమైన వ్యాధులతో బాధపడుతున్నారు. సమస్యల్లో ఉన్నారు. ప్రశ్నను గమనించండి. మొదట ఒక అంశాన్ని పరిశీలించండి. మొదట ఆ దుర్వార్తను వినగానే మిమ్మల్ని కడుపులో తన్నినట్లుగా అనిపించింది. ఈ దుర్వార్త ఈ విధంగా ఉంటుంది. మీ డాక్టర్ “చూడండి, I am sorry. మీకొక దుర్వార్త చెప్పబోతున్నాను. మీకు ALS వ్యాధి వచ్చింది. మీకు అందత్వం వస్తున్నది. మీకు గుండెపోటు రాబోయే పరిస్థితులున్నాయి. వెన్నెముక దెబ్బతో మీకు పక్షవాతం వాస్తుందని”, ఆ డాక్టరు చెప్పాడనుకోండి. జానీ, మైకేల్, ప్రజలు ఇలాంటి దుర్వార్తను వినినప్పుడు – మీకూ ఈ అనుభవమున్నది గనుక వారికి మీరిచ్చే సలహా ఏమిటి?

డా. మైకేల్ ఈస్లి :ఈ బాధనాకు నిరంతరం. చాలా మంది డాక్టర్లను సంప్రదించాను చివరిగా నాకు డిస్క్ వ్యాధి ఉన్నదని ఒక డాక్టరు చెప్పాడు వెన్నెముకలో పెద్ద భాగాన్ని అతికించి వస్తున్నాడు. వ్యాధిని కనుగొన్నాడు MRI స్కాన్ తీశాడు. ఉన్న వ్యాధిని కచ్చితంగా చప్పాడు. నేను వెంటనే బైటకు నడిచాను. ఇలాంటి మాటలని నేను మునుపెన్నడూ జీవితంలో విన్లేదు. L – 4,5,S1 అంటే ఏమిటో, పోస్టేరియర్, అన్టేరియర్ అంటే ఏమిటో తెలియదు. నా అవయవాల్ని గురించి నాకేమీ తెలియదు. నేను కారు వద్దకు వెళ్లి చిన్నపిల్లవానిలా ఏడ్చాను. దీని అర్థమేమిటని అడిగాను. ఈ వ్యాధిని అంగీకరించడానికి చాలా కాలం పట్టింది. నేను ముందుకు నడవాలి. భవిష్యత్తులో నా బ్రతుకేలా ఉంటుందో నని ఇప్పుడే దిగులు పడటానికి వీలులేదు. యేసు క్రీస్తు విశ్వాసిగా నేను

ఆయనపైన ఆధారపడాలి. క్రైస్తవ స్నేహితుల ప్రార్ధనలపై ఆధారపడాలి. అదృష్టవశాత్తు మా ఇద్దరికీ విశ్వాసులైన డాక్టర్లున్నారు. వారిని సంప్రదించి సహాయాన్నందుకునే వాళ్ళం – ఐతే మీరే స్వయంగా మనసును దృడపరచుకోవాలి . మీకోసం మరొకరు చెయ్యలేరు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**జానీ. పక్షవాతం పైన మీకు కాన్సర్ వచ్చిందనే వార్త విన్న రోజున మీరేం చేశారో చెప్పండి.

**జొని ఎర్కసస్ తడ:**ఆ రోజు నా స్నేహితురాలు నా చాతిలో పెద్ద గడ్డ ఉన్నట్లు కనుగున్నది. నేను వెంటనే రేడియోలజిస్టు వద్దకు వెళ్లి మామోగ్రం, ఆల్ట్రాసౌండ్ లాంటి పరీక్షలు చేయించాను. డాక్టరు ఆ భయంకరమైన వార్తను చదివి వినిపించింది. దాన్ని విని నేను భయంతో వణికిపోతూ, “మీరు చెప్పిన మాటను నేను సరిగా విన్నానో లేదో చెప్పండి నా చాతిలో ఉన్న గడ్డ కాన్సర్ గడ్డ కావచ్చుననే అనుమానమున్నదన్నది, నేను వెంటనే ఆన్కాలజిస్టును చూడటం మంచిదని మీరు చెప్పారు ఔనా?” అని అడిగాను. నేను సరిగా చెప్పడం విని ఆమె తల ఊపింది. ఐతే జాస్ నేను నా ఆరోగ్య పరిస్థితిని గురించి పూర్తిగా తెలుసుకోక పోతే, భయంతో నాకు పిచ్చిపట్టి పోతుందని గ్రహించాను. ఎక్కువ సేపు నెమ్మదిగా ఉండలేక పోతున్నాను. నాకు మాస్టేక్టమీ చేసిన తరువాత ఆ సర్జరీ తర్వాత చాలా కాలానికి కోలుకోగాలిగాను. ఆ తర్వాత కీమో థెరపీ గురించి తెలుసుకునేందుకు ఆన్కోలజిస్టుతో సంప్రదించాను. నా భర్త కెన్ కూడా నా ప్రక్కనే కూర్చుని ఉన్నాడు.

ఆన్కోలజిస్టు ఎదురగా ఉన్న బోర్డును చూస్తున్నాడు. ఆ తర్వాత “చూడండి, జాని, మీకు చాలా సార్లు కీమో థెరపీ చేయవలసి వస్తుంది, మీరు మరల ఆసుపత్రిలో చేరవలసి వస్తుంది. మీ చాతిలో సర్జరీ చేసి ఒక పోర్టును అమర్చాలి. విషపూరిత మందుల్ని ఇంజక్షన్ చెయ్యాలి. అప్పటికే బలహీనంగా ఉన్న ఎముకలకు ఇది అపాయం, ఊపిరి తిత్తులలో, మూత్రాశయంలో వ్యాధులు రావచ్చు అన్నాడు. ఓహ్. నర్సు పిలవగా అతడు

బైటకెళ్లాల్సి వచ్చింది. తలుపు మూశాడు “నేనిది చెయ్యలేనన్నాను, నావల్ల కాదు, నావల్ల కాదు అన్నాను”. నేను నా భర్త గుండెల్లో తలదాచుకుని ఏడుస్తుంటే అతడు నన్ను గట్టిగా పట్టుకున్నాడు.

ఈ కార్యక్రమంలో మైకేల్ పలుమార్లు చెప్పిన పని కాక నేను మరింకేం చెయ్యాలనేది ఆ సమయంలో ఏమీ తోచలేదు. తర్వాతి పని చెయ్యాలి. నేను ఇంటికి వెళ్లి క్రైస్తవ ప్రార్ధనా వీరులుగా ఉన్న నా ముగ్గురు స్నేహితులకు ఫోన్ చేసాను. రేడియోలజిస్టు చెప్పిన సంగతులను, కీమో థెరపీ ఎలా గుంటుందని చెప్పి నాకోసం ప్రతి రోజు ప్రార్ధన చెయ్యమని వారిని వేడుకున్నాను.

ఆ స్నేహితుల్లో ఒకరు రెండవ కొరింథీ ఒకటిని చూపించారు. అపోస్తలుడు పౌలు కూడా నీలాగే ఉన్నాడని ఆమె అన్నది.తర్వాత పౌలు వ్రాసిన మాటల్ని ఫోన్ లో నాకు చదివి వినిపించింది. “ఆసియాలో మాకు తటస్థించిన శ్రమలను గూర్చి మీకు తెలియకుండుట మా కిష్టము లేదు. బ్రదుకుదుమను నమ్మకం లేనట్లుగా అధికంగా కృంగి పోతిమి. మరణమగుదుమను నిశ్చయం మాకు కలిగెను”. దాన్ని గురించి ఆలోచించాను. ఓదేవా! పౌలు నాలాగా బాధపడ్డాడా? నొప్పి కంటే నేను మరణిస్తేనే మేలా? బ్రతుకుదుమను నమ్మకం లేని శ్రమలనగా ఇవే. ఐతే 2 కొరింథీ 1:8 తర్వాత వచనం “మృతులను లేపు దేవునియందే గాని, మాయందు మేము నమ్మిక యుంచక యుండేలా ఇవి జరిగాయి”. దాని తర్వాతి వచనం నా వద్ద లేదు. మీవద్ద ఉన్నదా, మైకేల్?

**డా. మైకేల్ ఈస్లి** :రెండవ కొరింథీ 1:9-11 - "మృతులను లేపు దేవునియందేగాని, మాయందే మేము నమ్మిక యుంచకుండునట్లు మరణమగుదుమను నిశ్చయము మామట్టుకు మాకు కలిగియుండెను. ఆయన అట్టి గొప్ప మరణమునుండి మమ్మును తప్పించెను, ఇక ముందుకును తప్పించును. మరియు మాకొరకు ప్రార్థనచేయుటవలన .... ఆయన ఇక ముందుకును మమ్మును తప్పించునని .... నిరీక్షణ గలవారమై యున్నాము".

**జొని ఎర్కసస్ తడ:**నాకు ఆ భాగం నచ్చింది.

**డా. మైకేల్ ఈస్లి :** "...మాకు కలిగిన కృపావరముకొరకు అనేకులచేత మా విషయమై కృతజ్ఞతాస్తుతులు చెల్లింపబడును."

**జొని ఎర్కసస్ తడ:**చూడండి. వాక్యమ స్పష్టంగా ఉన్నది దీన్ని నేను గతంలో చాలా సార్లు చెప్పాను. మాకు మేమే చెయ్యలేము నేను ఒంటరిగా చెయ్యలేను. సహాయం కావాలి. రెండవ కొరింథీ మొదటి అధ్యాయం చెబుతున్నట్లు మాకు అనేకుల సహాయం కావాలి. ప్రజలు ప్రార్ధనలద్వారా నాకు సహాయపడాలి. ఓ దేవా, ప్రజలు ప్రార్దిస్తున్నప్పుడు, హృదయాలు తెరుచుకుంటాయి. మన విశ్వాసం అధికమౌతుంది. దేవుని గురించి మనల్ని గురించి ఎన్నడు నమ్మమనుకుంటున్న సంగతుల్ని ఉన్నట్లుండి నమ్మడం ప్రారభిస్తాం. ముందుకు కదిలి, తర్వాతి పని చెయ్యగలుగుతాం. ఆ తర్వాతి పనియే క్రైస్తవ పరిణితి వైపు అడుగు వెయ్యడం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**మైకేల్, మీరు తర్వాతి పనిగా, మీ గొప్ప అద్యోగాన్ని చక్కని కేంపస్ ను. అద్భుతమైన పరిచర్యను వదిలి పెట్టాలని ఆ సమయంలో నిర్ణయించుకున్న సంగతి గుర్తుకొస్తున్నది. కనుక తర్వాతి పని సులభం కాదు. మీరు పెద్ద మార్పుల్ని చేసుకున్నారు. ఆ మార్పుల్ని చేసేందుకు మీకు ధైర్యం ఎలా వచ్చింది?

**డా. మైకేల్ ఈస్లి :**చూడండి జాస్, ఈ నిప్పితో నేను చాలా కాలంగా బాధ పడ్డాను. వీపు సర్జరీయేకాక, మరికొన్ని పెద్ద సర్జరీలు కూడా చెయ్యాల్సి ఉన్నదని అప్పుడు డాక్టరు నాతో చెప్పారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**సర్జరీ చెయ్యకపోతే మీరు చనిపోవాల్సిందే.

డా. మైకేల్ ఈస్లీ :నా వెన్నెముకలో ఒక పగులు ఏర్పడి నందున, కారు విపత్తులోనే,మరేదో ప్రమాదంలో నేను చిక్కుకున్నట్లైతే, వెన్నెముక రెండు ముక్కలుగా విరిగేది, నేను మరణించేవాణ్ణి, లేదా పక్షవాతం వచ్చింది. నా నార్కోలజిస్టు ఈ సమాచారాన్ని నాకు తెలిపిన వెంటనే. ఒక ఒక బకెట్ చన్నీళ్ళు నా పైన కుమ్మరించి నట్లయింది. నాకు విభ్రాంతి కలిగింది. మెడికల్ టూర్ అని చెప్పుకుంటూ సిండి నేను పలువురు డాక్టర్లను కలిశాము. దేశమంతా తిరుగుతూ పేరున్న ఐదుగురు వెన్నెముక సర్జన్లను సంప్రదించగా అందరూ ఈ మాటనే చెప్పారు. చికాగోకు తిరిగి వెళ్ళిన తరువాత సిండీ తో, “ఇది కఠిన నిర్ణయం కాదు, ఐతే పెద్ద నిర్ణయం”, నాకు ఇప్పుడు మరొక ప్రత్యామ్నాయం లేదు కదా అని చెప్పాను. నాకు మరొక మార్గం లేదు ప్రభువా! ఫలితాన్ని నీ చేతులకే వదిలిపేస్తున్నానని చెప్పాను దీన్ని తప్పక చెయ్యాలని మీకు తెలుసు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: __:మీరు నిర్నయించుకున్నారు తర్వాత ఏం జరుగుతుందో మీకు తెలియదు. ఈ విషయంలో మీకు అనేక సమస్యలున్నాయి.

డా. మైకేల్ ఈస్లీ :నిజం నిజం మీకు కొన్ని సమస్యలొచ్చాయి. కొన్ని తీపి అనుభవాలున్నాయి. సిండీ, నేనూ అప్పుడున్న వయసులో మా పిల్లలకు బడులకు వెళ్ళే వయసు. అప్పుడు మా పిల్లలలో ముగ్గురు ఇంటిలోనే ఉండి చదువుకునే కాలం. అప్పుడు మేమొక చిన్న పని చేస్తుండే వాళ్ళం. మా ఇంటి పరిసరాలలో నేను నడవ గలిగినంత సేపు, ఒక అరగంట, లేదా 40 నిమిషాలు నడిచి వెళుతుండేవాళ్ళం. మా ఎదుట ఏమీ వ్రాయబడని తెల్లని మార్కర్ బోర్డ్ ఉన్నట్లుగా ఊహించుకుంటూ, దేవుడు మమ్మల్నేమి వాడుకుంటాడని తలంచె వాళ్ళం. మా కోరికల్ని ఆ ఊహల బోర్డుపై వ్రయము గాని దేవుడు మమ్మలనేం చేస్తాడనేవాళ్ళం మాకు తెలియదు. మేమిక దేనికీ పనికి రామా? నా పని ముగిసిందా? ఇక ఇంతేనా? దేవుడు, తన మహా కృపతో మేమెన్నడూ ఊహించలేనన్ని సదవకాశాల్ని కలిగించాడు, జాస్.

డా. జాస్ ఆంకర్ బర్గ్: __:ఊ. మీకిప్పుడు ఒక కఠిన ప్రశ్న. మీరిప్పుడు కూడా కొన్ని సార్లు దిగులుతో, నిరాశతో కృంగిపోతుంటారు. మీకు ఇప్పటికే అనేక తీవ్ర సమస్యలున్నాయి. ప్రతి రోజు మీరు విపరీతమైన నొప్పితో బాధ పడాల్సి వస్తున్నది, దాంతోటి ఇంకా ఇతర సమస్యలు ఎలా ఓదార్చుకుంటున్నారు? ఇలాంటి నిరంతర దాడుల్ని జయిస్తూ ప్రభువును ఎలా సేవించగలుగుతున్నారు?

డా. మైకేల్ ఈస్లి :దేవుడు మనకు ఆదరణ నిస్తాడు.

జొని ఎర్కసన్ తడ:దేవుడు మనకు ఆదరణ ఇస్తాడు. ఒక సంగతి చెబుతున్నాను. సదా, ఒక స్నేహితురాలికి ఫోన్ చేసాను. ఆమె పేరు విక్కీ ఒలివాస్. ఆమెకు పక్షవాతం, బలత్కారపు ప్రయత్నంలో ఆమెకు పక్షవాతం వచ్చింది. బలత్కారము చేయబోయిన వాడు తుపాకీతో ఆమె మెడమీద కాల్చాడు ఆమె రక్తపు మడుగులో నేలపై కూలింది, అతడు భయపడిపోయి ఆమెను కారులో అసుపత్రికి తీసుకువెళ్ళి ఆసుపత్రిమందు ఫ్లాట్ఫారం పై వదిలి వెళ్ళాడు. ఐనా, ఈమె ముప్పై సంవత్సరాలుగా, గొప్ప అనుకూల మంసత్వంతోటి జీవిస్తున్నది. నేను నిరాశలో పడితే విక్కీ కి ఫోన్ చేస్తాను. ఆమెతో మాట్లాడతాను. ఈమె ఎప్పుడూ నన్ను ఓదారుస్తూ ఎంతో ప్రేమగా మాట్లాడుతుంది. కొన్నిసార్లు తనకు సహకారిగా ఉన్నామె రాత్రిల్లో తనను మంచంపై పడుకోబెట్టేందుకు రాకపోతే, చక్రాల కుర్చీలోనే పడుకుంటుంది. ఔనా దేవా! చక్రాల కుర్చీలోనే పడుకోవడం నేనిక సనగాల్సిన పని ఉన్నదా?

దేవుని కృప తననెలా నిలుపుతున్నదో వివరిస్తుంది, ఆమె తీయని మాటలు నా మనసుకు ఎంతో ఊరట కలిగిస్తాయి. ఒక రోజు గడిచింది, పరలోకానికి ఒక రోజు దగ్గరయ్యాను. ఓదార్చుకుందాం. యేసుకు వెనుదిరిగి ఆయనను అవమాన పరచకుండా ఉందాం. ముందుకు నడుద్దామని చెప్పింది. మైకేల్ చెప్పినట్లు తర్వాతి

పనిచేద్దాం. ఆమె మాటలు నాకెంతో ఆదరణ కలిస్తుంటాయి. నాలోని నిరాశ ఎగిరిపోతుంది ఎందుకంటే, నాలాగే బాధల్ని అనుభవిస్తున్న వ్యక్తిని. నన్ను అర్థం చేసుకుని నాకోసం ప్రార్థించే వ్యక్తిని సహాయం కోరాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్: __:**మైకేల్ మీరు కూడా బాధల్ని భరించ లేని స్థితిలో పలుమార్లు కృంగుదలతో పోరాడారు. కొన్ని సార్లు ఆ నొప్పితో మాట్లాడలేక పోయారు. ఔనా? అప్పుడు మీ బేస్మెంట్ గదిలోకి వెళ్ళేవారు. బేస్మెంట్లోకి వెళ్లి మీరు ఏం చేస్తారు?

**డా. మైకేల్ ఈస్లీ :**ఆ గదిలోకి వెళ్లి నేను దాక్కుంటాను. నా నాల్గవ వీపు సర్జరీకి ముందు, చాపలో 45 డిగ్రీల కోణంలో కాళ్ళను పైకెత్తి 23 గంటలు పడుకునే వాన్ని. రెస్ట్ రూమ్ లోకి అక్షరాలా పాకుంటూ వెళ్లి, మళ్ళీ పాకుంటూనే వెనక్కి నాగదికి వచ్చే వాణ్ణి. సిండీ నా దుప్పట్లను మారుస్తుండేది. తర్వాతి సర్జరీ జరగక ముందు, మూడు నాలుగు వారాలు నేను వేచి ఉన్నాను. జీవితం అంధకారం, సంతోషం లేదు. నేను బైబిలును చదువుతున్నాను గాని, నాలో సంతోషం కలగటం లేదు. ఐతే నాకు నన్ను గురించి మానవ పరిస్థితిని గురించి తెలుసు గనుక, ఇప్పుడిలా కృంగుదలలో ఉన్నానని నన్ను నేనే క్షమించుకోబోవడం లేదు. భవిష్యత్తు బాగుంటుందనే ఆశాభావం ఉంది.

యాకోబులో వచనాన్ని పొరపాటుగా అర్థం చేసుకుంటాం. విశ్వాసానికి కలుగు పరిక్ష ఓర్పును పుట్టించునని యెరిగి శోదనల్లో పాడునప్పుడు అది మహానందమని ఎంచుకొనుడి. మీరు సంపూర్ణులు అనకానాంగులు, ఏవిషయంలోనూ కొదువ లేని వారై యుండేలా ఓర్పు తన క్రియను సాగింపనియ్యుడి. అంటే, నేను భరింపరాని బాధలో కూడా సంతోషిస్తున్నానని దీని అర్థం కాదు. శోధనను మహానందమని ఎంచు కొమ్మని యాకోబు చెబుతున్నాడు. ఈ బాధను సహించినట్లైతే, ఇది బవిష్యత్తులో సహాయపడుతుంది. “ధవుని దయతో వీపు సర్జరీ కాలంలో 3, 4 వారాల బాధను సహించ గలిగాను. మంచానికే రెండేళ్ళు బిగించబడినా దేవుని దయతో ఆ

కష్టాన్ని భరించ గలిగాను, అని చెప్పగలం. దాని వలన మీరు ధైర్యం తెచ్చుకుని ఈ బాధ ఇంతటితో ముగిసిపోదు. దేవుని వలన నేను ఈ బాధను భరించగలము అది ధైర్యంగా చెప్పగలను".

నేను ఎక్కువ భక్తితో ఉండాల్సిన పని లేదు, జాస్, జాని, ఈ సంగతి మునుపే చెప్పింది. నాకు సొంత సోదరులలాంటి నలుగురు స్నేహితులున్నారు. నేను ఎక్కువ నొప్పితో ఉన్నప్పుడు వారు నన్ను ఓదార్చి మాట్లాడుతుంటారు. నీకిప్పుడు వారు నన్ను ఓదార్చి మాట్లాడుతుంటారు. నీకిప్పుడు ఆత్మ ప్రకారమైన టానిక్ కావాలని ఒకరు చెబుతారు. మరొకరికి నన్నెప్పుడు ప్రోత్సహించాలో తెలుసు. వారికి నా మనసు తెలుసు. నా రహస్యాలు తెలుసు, నేనంటే ప్రేమ సొంత పనులు కూడా చేసుకోలేని బలహీనతలో ఉన్నప్పుడు నన్నాదరిస్తారు.

ఇతర విశ్వాసులు మనం బాధల్లో ఉనామని గ్రహించి మనకోసం కొంచం సమయాన్ని వచ్చించి ప్రోత్సహించడం అద్భుతమైన విషయం. మన బాధ ఎంతమోతాదులో ఉన్నదో వారు పూర్తిగా గ్రహించలేక పోవచ్చు. బాధ పడుతున్నామని గుర్తిస్తారు. జాని చెప్పినట్లుగా, సొంత సోదరులకంటే అధికంగా ప్రేమిస్తూ మనతో సత్యాన్ని చెప్పే స్నేహితులు చాలా అవసరం నేను ఇప్పుడు పిలిస్తే మధ్యాహ్నానికి లేదా, విమానంలో వీలైనంత త్వరగా వచ్చి చేరే ప్రియమైన స్నేహితులు, నలుగురైదురుగురు ప్రియ మిత్రులు నాకున్నారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**మైకేల్, అంత్యకాలంలో ఉన్న ప్రజలతో మాట్లాడుతున్నాను. సరే? పరలోకమనగా సజీవులు ఉండే స్థలమని వారు తెలుసుకోవాలి. వారు దాన్ని వదులుకోకూడదు సరేనా? ఇది చివరి మజిలీ కాదు. క్రియను విశ్వసిస్తే చివరి మజిలీకి చేరగలం. ఇప్పుడీ కార్యక్రమంను చూస్తున్న పలువురు క్రీస్తును ఇంకను అంగీకరించలేదనే అంశం ఆందోళన కలిగిస్తున్నది. మైకేల్ యేసు క్రీస్తును అంగీకరిస్తే మరణం తర్వాత పరలోకం వెళ్లి వచ్చుననే సంగతిని మీరు వీరికి చెప్పాలి.

డా. మైకేల్ ఈస్లీ :దీన్ని మనం రకరకాలుగా చెప్పవచ్చు రోమా 3:23 నాకు నచ్చిన వాక్యం. అందరు పాపం చేసి దేవుని మహిమను పొందలేకున్నారు. దేవుడు పరిపూర్ణుడు. మనం ఆయన స్వరూపంలో సృష్టించబడిన వారము. ఆయనకు మనల్ని గురించి తెలుసు. మనపై ప్రేమ మనమెంత మంచి వరమైనా దేవుని మహిమను పొందలేము. మీకొక బేస్ బాల్ నచ్చి, నేనొక బాల్ తీసుకుని, బాల్ ను వాషింగ్టన్ డి సి కి కొట్టమంటే, మీరు నాకంటే కొంచం దూరంగా కొట్టవచ్చు. నేను మీకంటే కొంచం దూరంగా కొట్టవచ్చు. ఐతే మన మిద్దరం ఈ చట్టునూగా, టెనెస్సీ నుండి రాజధాని నగరంలో పడేలా బాలును కొట్టలేము.

మనం పొందలేము. ఈ పాపాన్ని గురించి పౌలు, రోమా 6:23 లో కొనసాగించాడు. పాపానికి జీతం మరణం. కనుక మన పాపానికి తగిన జీతం లభిస్తుంది. లోకంలో అనేకులు ఏదో ఒక విధంగా జీవనోపాదిని సంపాదిస్తుంటారు. పనికి జీతం లభిస్తుంది. అది మనకు చాలక పోవచ్చు. ఐతే మన పాపానికి జీతం మరణం. మనం పాపం చేసినందుకు, పాపులం గనుక, దానికి ఫలితంగా మరణం లభిస్తుంది, ఆ తర్వాత రోమా 5:8 చాలా ముఖ్యమైన వచనం నిజానికి, మార్టిన్ లూదర్ కాథలిక్ ప్రీస్ట్ గా ఉన్నప్పుడు దీని సత్యాన్ని గ్రహించాడు “దేవుడు మనపట్ల ప్రేమను వెల్లడిస్తున్నాడు. మనం పాపులమై ఉండగానే క్రీస్తు మనకోసం చనిపోయాడు”. ఈ వచనం మనల్ని నిద్రలేపాలి. మనం పాపులమై ఉన్నప్పుడే, క్రీస్తు చనిపోవడాన్ని మించిన ప్రేమ మరొకటి ఉండదు.

కనుక, తరచుగా మతాచారాలలో, చర్చీలలో, వివిధ క్రైస్తవ మత శాఖలలో మనం ఎల్లప్పుడూ పవిత్రంగా భక్తిగా జీవించాలని, పాపాన్ని, సత్కార్యాలతో తొక్కివేయాలని తలుస్తుంటాం. అది ఫలించదు. మనకొరకు చనిపోయెందుకు క్రీస్తును పంపించి మనల్ని తానెంతగా ప్రేమిస్తున్నాడో దేవుడు తెలియచేసాడు. ఈ

ప్రయాణంలో ఎక్కడో ఒక చోట మనం ఆయన్ను కలుసుకోవలసిందే. అప్పుడా ప్రేమ ప్రదర్శన సజీవంగా మారుతుంది.

తర్వాత పౌలు, ఎఫేస్సు విశ్వాసులకు పత్రిక రాశాడు. “మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు.” సత్క్రియాలలో క్రీస్తు ప్రేమను పొందలేము. రక్షణ అనే అద్భుత వరాన్ని మనం విశ్వాసంతో మాత్రమే సంపాదించగలం. ఎవరైనా మనకొక బహుమతినిస్తే, పద్దుల పుస్తకమును తీసుకుని బదులుగా ఎంతవ్వాలని అడగము thank you అంటాము. ఆ బహుమతిని అందుకుంటాం. మన మందరం పాపులం, దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోతున్నాం. మరణానికి అర్హులం. క్రీస్తుకు దూరంయ్యేందుకు అర్హులం. మనల్ని ప్రేమించి మనకోసం మరణించాడు. కేవలం క్రీస్తును విశ్వసిస్తే మనకు పాప క్షామాపన, నిత్య జీవం లభించగలదు.

సరే, ఇద్దరు దొంగలు సిలువపై వేలాడే ఆ దృశ్యం నాకు ఎంతగా నచ్చింది. వాళ్ళు ఏం నేరం చేసారో మనకు తెలియదు ఐతే వారి నేరానికి సిలువ శిక్ష విధించబడింది. యేసు ప్రక్కన సిలువపై వారిద్దరు ఉన్నారు. ఒకడు ఆయన్ను నిందిస్తూ నీవు దేవుని కుమారుడవు కదా, నిన్ను రక్షించుకో, మమ్మల్ని కూడా రక్షించు అన్నాడు. మరొకడు వానిని గద్దిస్తూ ఈయన ఏ పాపము చేయలేదు. మనకిది న్యాయమే నీవు రాజ్యంతో వచ్చేప్పుడు నన్ను జ్ఞాపకం చేసుకోమన్నాడు.

జాస్, మానవాళి మొత్తం ఇలాగే ఉన్నది. మనం దేవుని వైపు చూస్తూ కేకలేస్తున్నాం. “నా పక్షవాత రోగాన్ని తొలగించండి. ఈ దీర్ఘకాలిక నొప్పిని తొలగించండి. నా న్యాయ విధుల నన్నిటినీ బాగు చేయండి. నాకున్న సమస్యను తొలగించండి. నా భర్త లేక భార్య మనసును మార్చండి. లేదా నన్ను జ్ఞాపకం చేసు కొమ్మని

ప్రార్దిస్తున్నాం. ఐతే పాపి, పశ్చాతాపపడి. నేను నీ కృపకు అనర్హుడననాలి". ఇలాంటి ప్రార్థన దేవునికి నచ్చుతుంది. దీన్ని అంగీకరిస్తాడు. ఆయన పరిపూర్ణుల కొరకు కాక, తమ పాపాన్ని ఒప్పుకునే ప్రజల కోసం, తమకు దేవుని కృప కావాలని అంగీకరించి, క్రీస్తును విశ్వసించే వారికోసం చూస్తున్నాడు. మీకొక అధ్భుతమైన ఈవిని, నిత్య జీవాన్ని ఇవ్వబోతున్నాడు.

దీనిలో నష్టమనేదే లేదు. మీరన్నో ఏళ్ళుగా ఈ అంశాన్ని చెబుతున్నారు. జాని కూడా చెబుతున్నది నేను చెబుతున్నాను దీన్లో నష్టమే లేదు. రక్షణ కోసం, క్రీస్తును కేవలం క్రీస్తును మాత్రమే అంగీకరించాలి. మీలో ఉన్న గర్వాన్ని మీ జీవిత సమస్యల్ని మీకున్న కష్టాలను ప్రక్కన పెట్టండి. నిన్ను ప్రేమించి, నీ స్థానంలో మరణించాడు. నీకు బదులుగా మరణించాడు. నిత్య జీవమనే ఉచిత వరాన్ని నీకు అందించబోతున్నాడు. ఆ పాపపు జీవితం నుండి ఈ వైపుకు కదిలితే, మరణం నుండి ఈ వైపుకు నిత్యజీవంలోకి ప్రవేశించగలవు. నిన్ను ఉన్నతంగా హెచ్చించి, మునుపు నీకు అర్థంకాని అనేక దీవెనలను దేవుడు దయచేస్తాడు. మన కొరకు మరనించేందుకు తనకుమారుని పంపిన దేవునితో అధ్భుత సబంధం ఇది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్: __:**క్రీస్తుతో ఆ వ్యక్తి గత సంబంధాన్ని ప్రారంభించాలని ఆశించే వారిని ఇపుడు ప్రార్థనలో నడిపించమని నేను మిమ్మల్ని కోరుతున్నాను. దేవుడు వీరి ప్రార్థనను విని వీరిని తప్పక రక్షించ గలడు. మమ్మల్ని ప్రార్థనలో నడపండి.

**డా. మైకేల్ ఈస్లీ :** "తండ్రీ, ఈ కార్యక్రమంను T. V లో చూస్తున్న వారు లేక ఆడియోలో వింటున్న వారు, వారెంత నిరాశలో, కోపంలో ఉన్ననూ, భయంలో ద్వేషంలో ఉన్నా, మీరు వారిని ప్రేమిస్తున్నారని తెలుసుకోవాలని ప్రార్థిస్తున్నాము". మీ ప్రేమను వారికి తెలియచేయండి. కేవలం విశ్వాసంతో కేవలం నిన్ను

విశ్వసించడం ద్వారా, కేవలం, క్రీస్తును క్రీస్తును మాత్రమే విశ్వసించడం ద్వారా. వారికి పాపక్షమాపనణ నిత్య జీవం లభిస్తుందని అన్నావు. మేము జీవించేందుకై నీవు మరణించావు. వారు ఈ అంశాన్ని నమ్మితే చాలు.

తండ్రీ, నిన్ను నమ్ముతున్నాను. నేను ఘోర పాపిని, దీవెనలకు అనర్హుడనని గ్రహించాను. ఐతే నీవు మహా కృపతో నాకు బదులుగా శిలువపైన మరణించావు. కేవలం నా శారీరక సమస్యలను కాక, నా ఆత్మీయ సమస్యల్ని కూడా పరిష్కరించేందుకు నా కొరకు శిలువపైన మరణించావు. కనుక నిన్ను విశ్వసిస్తున్నాను. నిన్ను నమ్ముతున్నాను. నా ప్రార్థన నాలకించి నందుకు వందనాలు. నిత్య జీవమనే ఉచిత వరాన్నిచ్చినందుకు వందనాలు. క్రీస్తు ఎవరని తెలుసుకుని ఆ క్రుపలో ఎదిగేందుకు సహాయపడండి. యేసు నామంలో ప్రార్థిస్తున్నాను. ఆమెన్!

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** __:ప్రజలారా, నేను మొదట ఇలా ప్రార్థించినప్పుడు. ఒకాయన వచనాన్ని తీసి చూడమన్నాడు. అది రోమా 10:13. ఆ వచనం ప్రార్థన చేయువాడెవడో అన్నది. అతడు దీని అర్థం ఏమిటని అన్నాడు. దీనర్థం, అందరూ దీనర్థం నేను అని వివరించాను. “ప్రభువు నామమున ప్రార్థించు వాడెవడో”, మీరు ఏం చేసారు? మీరు ఇప్పుడు ప్రభువు నామమున ప్రార్థించారు. ఆ చివరి మాటలను చూడండి. ప్రార్థిస్తే దేవుడు ఏం చేస్తానను చెప్పాడు. ప్రభువు నామమున ప్రార్థించు వాడెవడో వాడు రక్షింప బడును. అది దేవుడిస్తున్న వాగ్దానం రోమా 10:13.

ఈ దారావాహిక చాలా అద్భుతంగా సాగింది. జాని, మైకేల్ మీరు రావడం ఎంతో సంతోషం. ప్రజలకు మీ మాటలు ఇష్టం. కార్యక్రమంలో మీరు ఎన్నో ముఖ్యమైన ప్రశ్నలకు జవాబులిచ్చారు. మీ మాటలతో ఎందరినో ప్రోత్సహించారు. మీరు వచ్చినందుకు వందనాలు చెబుతున్నాను. ఎంతో కష్టంతో ప్రయాణం చేసి ఇంత దూరం వచ్చారు. దానిని బట్టి కృతజ్ఞతలు.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**